AH
69

C AH/8S69

పశ్చిమ చాలుక్యరాజ్య చరిత్ర

(పద్యకావ్యము)

R. Ekambaranathayya
28/5/72



గ్రంథకర్త:

కొత్త భావయ్య చౌదరి,

దేవరహస్యాలు, కమ్మవారి చరిత్ర, రెడ్డి, కాకతీయ, వేంగీచాలుక్య,
కాశ్మీరురాజ్య చరిత్ర మున్నగు గ్రంథ రచయిత.

సంగం జాగర్లమూడి,

గుంటూరు జిల్లా.

ప్రకాశకులు:

శ్రీ నరేంద్రనాథ సాహిత్యమండలి – తణుకు.

1959.

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి.]

[వెల రూ. 0.50

(1)

Mikkinane Jhansy

పశ్చిమ చాలుక్యరాజ్య చరిత్ర

(పద్యకావ్యము)



గ్రంథకర్త:

కొత్త భావయ్య చౌదరి,

దేవరహస్యాలు, కమ్మవారి చరిత్ర, రెడ్డి, కాకతీయ, వేంగీచాలుక్య,
కాశ్మీరురాజ్య చరిత్ర మున్నగు గ్రంథ రచయిత.

సంగం జాగర్లమూడి,

గుంటూరు జిల్లా.

ప్రకాశకులు,

శ్రీ నరేంద్రనాథ సాహిత్యమండలి – తణుకు.

1959.

[వెల రూ. 0.50

(=\

పశ్చిమ చాలుక్యరాజ్య చరిత్ర.

పీఠిక.

ధారణకుపయుక్తమగు చారిత్రక పద్యకావ్యమాలలోనిదే యీ నా నాల్గవ కుసుమము. వేంగీచాలుక్య, కాకతీయ, రెడ్డిచరిత్ర లిదివరకే వికసించిన యామ్లాన కుముదములు. చారిత్రక పద్యమాలలక్కరలేదనువారికిగాక, నివి సహజ సౌందర్య సత్యోపాసకులకు ముదముగూర్చును. నేటి చరిత్రలు తేదీలు, రాజులపేర్లు, యుద్ధ ములు మాత్రమే హెచ్చుగా తెలుపుచున్నవి. ఆకాలపు సంస్కృతులు, రాజుల కార్యములు, సామంతుల వివరములు తెలుపుటలో నిది కొంతవరకు ముందడుగు. సర్వసంపూర్ణచరిత్రగాక యిది కల్పీకరించబడిన రచనము.

పశ్చిమ చాళుక్యులు బాదామి, కళ్యాణి నగరములలో బాలించి కర్నా టక చక్రవర్తులనిపించుకొన్నారు. వారి రాజభాష కర్నాటము గాని యొక్కొ క్కపుడు దక్షిణదేశమంతయు వారికి లోబడి యుండెడిది. ఇందు పలువురు ప్రసిద్ధులున్నారు. రెండవపులకేసి, విక్రమాదిత్య I, రెండవ తైలపదేవుడు, ఆరవ విక్రమాదిత్యులట్టివారు. ఈ చాలుక్యుల కాలములో ఆంధ్ర, కర్నాట దేశములందు వైదికవిద్యలు బాగుగా పోషింపబడెను. కాలాముఖ పాశుపత శైవమతము, శైవ దేవాలయములు వృద్ధియయ్యెను. విద్యార్థులకు, తపసులకు భోజనాలు, వస్త్రములు వైద్యసదుపాయములు, తైలములకొరకు గానుగలు సైత మీయ బడుచుండెను. రాజులు నిరంతరము యుద్ధములందున్నను వాని కెక్కడను లోపములేకుండెను. బౌద్ధ, జైనమతములను రాజులు హెచ్చుగా పోషింపకున్నను వానిని దేశములోని మహాజనులు, శెట్లు మున్నగువారు వృద్ధిజేయుచుండిరి. రాజులు తాటస్థ్యము వహించిరి. చెర్వులు త్రవ్వించి రాజులు మంచినీటి కొరతను దీర్చుచుండిరి. చలివేంద్రలుగూడ స్థాపించుచుండిరి. స్త్రీలలోకూడ విద్యలందారితేరినవారుండిరి. ఆరవ విక్రమాదిత్యుని రాణులలో నొకరికి "అభి నవసరస్వతీ" బిరుదముగలదు. సుప్రసిద్ధకవియగు బిల్హణాదు లీ కాలములో వర్ధిల్లిరి. నన్నెచోడకవిగూడ యీ కాలమువాడే.


వేదములు, తర్క జ్యోతిషాది శాస్త్రములు నేర్చిన పండితుల కగ్రహార ములో, శైవ విద్యాసంస్థలలో పండితపదవియో, దేవాలయస్థానాధిపత్యమో దొరకు చుండెడిది. సల్లేఖనాది తీవ్ర నియమములను జైనమతస్థులు పాటించి నిర్వాణము జెందుచుండిరి. చోళ, చాలుక్యరాజ్యములు తీవ్రప్రతిస్పర్ధలకు లోనై దిగ్విజయ కీర్తికై పెనగులాడుచు సజీవులగు యుద్ధఖైదీలను కోటగోడలకు మేకులతోగొట్టి బిగిం చుట మున్నగు రాక్షసకృత్యములనుసైతము గావించుచుండిరి. ఐనను దేశము సుభిక్షముగనే యున్నట్లు కన్పడును. ఒక్క కాలచుర్యబిజ్జలుని కాలములోనే జైనులకు వీరశైవులకు యుద్ధములు పర్యవసించి జైనసంస్థలు నాశనము గావింప బడెను. తత్పూర్వ మట్టివి లేవు.

రాజు లనేకభార్యలను బెండ్లాడుచు వారినిగూడ పరిపాలనలో బాల్గొన నిచ్చుచు వారికిబుట్టిన వీరకుమారులను పలుచోట్ల మండలాధిపతులుగ నుంచి పాలించుచుండిరి. సామంతులు, సేనాధిపతులు అనేక బిరుదులనుబొందుచు రాజ్యరక్షణలో నిమగ్నులగుచుండిరి. జిజ్ఞాసువులకీ రచనము కొంతవరకైన యుపయోగించిన నాయత్నము వృథగాలేదనుకొందును. ఈరచనములో నాకు **Epigraphical Reports, J. A. H. R. S.** సంపుటములు, **The Colas,** ఆంధ్రులచరిత్రలు మొదలైనవి తోడ్పడినవి. ఆ యా వ్యాసకర్త లకు కృతజ్ఞుడను. ఈ గ్రంథమును తమ మండలిలో బ్రచురించుచున్న శ్రీనరేంద్రనాథ సాహిత్యమండలివారికిగూడ నా హృదయపూర్వక నమోవాకములు.

ఇట్లు,

గ్రంథకర్త.

26-5-'59



కృతికర్త:

శ్రీ కొత్త భావయ్య చౌదరి,

సంగంజాగర్లమూడి.

విషయసూచిక.

పీఠిక		పుట
(1) పశ్చిమ చాలుక్యరాజులు - బాదామి	...	1
పులకేశి I	...	2
కీర్తివర్మ I	...	3
మంగలేశుడు	...	4
పులకేశి II	...	5
ఆదిత్యవర్మ, చంద్రాదిత్యులు	...	8
విక్రమాదిత్య I	...	9
వినయాదిత్య	...	10
విజయాదిత్య	...	12
విక్రమాదిత్య II	...	13
కీర్తివర్మ II	...	14
రాష్ట్రకూట పాలనము	....	15
(2) కళ్యాణీచాలుక్యరాజ్యము – తైలపదేవరాజు II	...	17
సత్యాశ్రయుడు	...	19
విక్రమాదిత్య V, అయ్యన II	..	20
జగదేకమల్ల జయసింహ II	...	21
త్రైలోక్యమల్ల సోమేశ్వర I	....	23
భువనైకమల్ల సోమేశ్వర II	..	27
త్రిభువనమల్ల విక్రమాదిత్య VI	....	29
భూలోకమల్ల సోమేశ్వర III	....	39
జగదేకమల్ల II	....	40
తైలపదేవ II, కాలచుర్యబిజ్జలుడు.	....	42
జగదేకమల్ల III	....	43
త్రిభువనమల్లవీరసోమేశ్వర IV	....	45
(3) వేములవాడ చలికివంశము – ఆరికేసరి II	....	46
ముగింపు	....	47
ఆదేయము	....	48
స్థలసాంకేతములు.	....	49

కృతిసమర్పణము - అష్టకము.

లక్షలకొలంది రూప్యముల్ వ్యయమొనర్చి
"పాలిటెక్నికు" నామ విద్యాలయంబు
శాశ్వతంబుగ నిల్పి యశంబు' గొన్న
పూజనీయుఁడు మన తిమ్మరాజమౌళి. 1

దేశమున పరిశ్రమలన్ని తేజరిల్ల, నిపుణుల కొఱంత దీర్పఁగాఁ గృపవహించి
యిట్టిసంస్థను నెలకొల్పి నెట్టిఘనుఁడొ చక్కరంజేయుఫ్యాక్టరీ నొకటినిల్పి
వైద్యశాలను నెలకొల్పి వాసిగాంచె. 2


తాతయు దండ్రియున్ ధనముఁదాచి జమీలను బ్రోగుసేయ నీ
దాత యొసంగె సర్వమును ధర్మపరత్వత దేశవృద్ధికై
నీతినిహార్షభూపతిగ నిర్మలకారుణికార్ద్ర సద్గుణ
ఖ్యాత చరిత్రఁ డీ కృతినిఁగాంచు సమాదరచిత్తవృత్తితో. 3

తనయునిపేర నిల్పెను ముదాన నరేంద్రుని గ్రంథమండలిన్
జనులకు వాఙ్మయాభిరుచిఁ జక్కఁగఁ జూపఁగ నెన్నొ గ్రంథముల్
దనరఁగఁజేసె ముప్రణముఁ దక్కువలెల్లరు సంతసింపఁగా
ననవరతంబు మండలికి యభ్యుదయంబునుగూర్చి నిష్ఠతోన్. 4

పూర్వచరితలపైన నపూర్వశ్రద్ధఁ, జాటి వెలయింపఁజేయు నీ మేటిసుగుణముఁ
యడుగకయె దీనిఁ బ్రకటింప నంచికొనియె, నిట్టి సచ్చరితునకిత్తు నిచ్చదీని.
తనకుతాలూక బోర్డు కధ్యక్షుఁడగుచు, సేవసల్పుట ప్రజలకు చిరపరిచితి
ముళ్ళపూడ్యన్వయంబెల్లబుధులుపొగడ, పావనంబయ్యె నీకమ్మవంశ్యఘనత.
జ్యేష్ఠపుత్ర హరిశ్చంద్రశిష్టవరుఁడు, ఆంధ్రశాసనసభ మెంబరైన ఘను' డు
కాంగ్రెసునను బ్రజాసేవఖ్యాతినొంది, తండ్రికిం దోడునీడగు ధర్మనిరతి. 7

ఈ కృతిసమర్పణంబు మదీప్సితంబె, దనమునకులోఁగికాదు సద్ధర్మ' డగుట
నితనిఁజేబట్టి కృతికన్యయొస' గుగాత నాయురారోగ్యవిభవభాగ్యయశములను
సప్తసంతానములనిచ్చి సర్వలోకరక్షకుండేలఁగాఁ గృపావీక్షణమున. 8

గ్రంథకర్త.



కృతిభర్త:

శ్రీ ముళ్లపూడి తిమ్మరాజు గారు,

తణుకు.

2

RGH112B154

1

పశ్చిమ చాళుక్యరాజ్య చరిత్ర.

1. బాదామి.

చంద్రవంశజులందుఁ బ్రశస్తిఁగాంచి
ప్రథమము హిరణ్యరాష్ట్ర నివాసులైరి
శాతవాహన యిక్ష్వాకు సార్వభౌము
లకును సామంతులై చల్కిరాజులుర్వి. 1

కార్తికేయ ప్రసాద రక్షణులనంగ
వినుత హారీతపుత్రులౌ వీరులనఁగ
విష్ణుపాదారవింద రోచిష్ణువులన
రాణ నొప్పారెడి వరాహలాంఛనులన. 2

ధన్యమానవ్యసగ్గోత్ర ధారులనఁగ
నవబృధస్నానమున పవిత్రాత్ములనఁగ
మాతృ పితృసేవ మసలెడి మహిపులనఁగఁ
బేరుగాంచిరి చాలుక్య నృపతివరులు. 3

అంత వాకాటనృపుల సామంతులైరి
చలికకులజులు మిక్కిలి శౌర్యసాహ
సములఁ బేరొంది కర్నాట జనపదముల
నందు జయసింహ నరపతి యలరుచుండు. 4

ఆ జయసింహనృపాలు త
నూజుఁడు రణరాగుఁడనెడి యుర్వీశుం డా
భూజానిఁ గాంచె పులకే
శిజనాధోత్తముని విశేష గుణనిధిన్. 5

* * *

పులకేశి I. 535 - 566.

మొదటి పులకేశి నామాంక భూవదేణ్యుఁ
డశ్వమేధపరాక్రముఁడనఁగ బేరుఁ
జెంది పాలించె బాచామియఱదు వీఁక
నిర్వదియు రెండు వత్సరాలుర్వీ బ్రజల. 1

దేశవిభుఁడు మలప్రభాతీరమందు
కోటనొక్కటి బాదామి కొండపైన
శత్రుభేద్యంబు గాకుండ సాహసమున
నిర్మితముజేసి రాజధాని నట నిలిపె. 2

దానవులు వసియించిన ధాత్రియందుఁ
దొల్లి నివసించె వాతాపి బల్లిదుండు
కొండపై నది వాతాపి కొండయనఁగ
నదియె "బాదామి దుర్గ"మం చందురిపుడు. 3

దుర్లభాదేవి యనియెడు తోయజాక్షి
గలదు బట్వారవంశజాకాంతఁ దనకుఁ
బట్టమహిషిగఁ బెండ్లాడి ప్రభువరుండు
కీర్తివర్మను గాంచె సత్కీర్తి వెలయ. 4

యజ్ఞయాగంబులన్నియు నాచరించి
దానధర్మాదులెన్నియో తనివిదీర
సల్పి సత్యాశ్రయుండన జనములందుఁ
బేరుగాంచెను పులకేశి వీరవరుఁడు. 5

పులకేశి మరణమొందఁగ
నిలఁ బాదమి కీర్తివర్మ యేలికయయ్యెన్

చలికికుల సుధార్ణవుఁడన
నలరుచు "పురుఁరణపరాక్ర"మాది బిరుదులన్. 6

* * *

కీర్తివర్మ I. 566 – 598.

కొంకణమునఁ గదంబులఁ గ్రుంగఁజేసి
మౌర్య నల రాజులంగెల్చి మహితశక్తి
రాజ్యమును విస్తరించి యరాతు లదరఁ
గీర్తివర్మ యప్రతిహతకీర్తిఁ గనియె. 1

బాదామి నగరమున నె
న్నోదేవళములను గట్టి యుర్వీశుండున్
మోదమున సల్పె నట నా
నాదేవరలన్ బ్రతిష్ఠ నయమొప్పారన్. 2

తండ్రి యొసఁగిన రాజ్యంబు దశదిశలను
విస్తరింపంగఁజేసె నీ వీరవరుఁడు
తమ్ముఁడగు మంగళేశుఁడుఁ దనకుతోడు
పడఁగ గీర్తివిశాలుఁడై ప్రతిభఁజూపి. 3

పాండ్య, కేరళ, చోళియ, వైజయంతి
యంగ, వేంగి, కళింగముల్, గాంగ, యలుప,
మగధ, మూషక, వట్టూర, మద్రకాది
రాజ్యములఁగెల్చి తన పరాక్రమముఁజూపి
యేలె ని కీర్తివర్మయు నిద్ధరిత్రి. 4

ఇప్పుగిదిని భూమీశుఁడు
ముప్పదిరెండేండ్లు దర్పమునఁ బాలించెన్

గప్పములొసఁగఁగ రాజులు
మెప్పులఁ బొందుచును బ్రజలు మేటిసృపుఁడనన్. 1

* * *

మంగళేశుఁడు 598 - 610.

ఇమ్మహితాత్మఁ డేలుచును బృథ్విని బాసిన యంత ధీరుఁడై
తమ్ముఁడు మంగళేశపతి దర్పముమీరఁ జరించి బాదమిన్
ఇమ్ముగ రాజ్యవిస్తరణ మెచ్చుగఁజేసెను గాలచర్యలన్
ముమ్మరమౌ రణంబులను బుద్ధన్నృపాదులగెల్చి యౌద్ధతన్. 1

మాళ్వ గుజరాతి ప్రాంతముల్ మహిపుఁ డటుల
జేర్చి సామ్రాజ్యమందున శ్రీలలరఁగ
నవనిపతి యంత విష్ణుగుహాలయంబు
నొకటి నిర్మించి విఖ్యాతి నొందినాఁడు. 2

పదియు రెండేండ్లు బాలించి వసుధపైన
మంగళేశ నృపాలుండు మహిత కీర్తి
గాంచె బాదామి రాజ్యమాకాలమందు
మేటియై మించెనని ప్రజల్ మెచ్చుకొనఁగ. 3

పరమ భాగవతుండనఁ బరగుచుండి
యు "రణవిక్రాంత" బిరుదము నొప్పఁదాల్చి
మంగళేశ నృపాలుండు మహితయశముఁ
గొనియె నాదేశమందున జనపదముల. 4

కీర్తివర్మ పుత్రుఁడు పులకేశి నృపతి
రాజ్యమునుఁ గోరనీయక రణముసల్ప

నందు మరణించె మంగళేశాధిపుండు
నంత రెండవపులకేశి యధిపుఁడయ్యె. 5

* * *

సత్యాశ్రయ పులకేశి II. 610 - 642.

లాట, మరాట, మాళ్వ నృపరాజసమెల్ల నడంచి గాంగ, వా
కాటక, కోసలాధిపుల గర్వముతుల్చి, యలూప, ఘూర్జరుల్
మేటికళింగ, మౌర్యులను బృధ్వీగదంబులు లోబడంగ గ
ర్నాటమునేలె దర్పమున నా పులకేశియు జక్రవర్తియై. 1

ముప్పదియు రెండు వత్సరాల్ మోదమొప్ప
భూవరేణ్యుండు కర్నాట భూమినేలె
పల్లవాధీశ నరసింహవర్మ యొకఁడు
కాంచిపురి నేలుచుండు నాకాలమందు. 2

ఓష్టపురినాథ, కొల్లేరు నృపులతోడ
ఘోరముగఁ బోరి వేంగిని గొని యితండు
పుల్లలూరు రణంబున పల్లవనృపు
నోర్చి కాంచీపురి జయించె నూర్జితముగ. 3

నర్మదాతీరమున మహీనాథుఁడంత
హర్షవర్ధను నోడించి యాజియందు
గజములం గొన్ని హరియించి ఖ్యాతిగాంచి
రాజ్యమును విస్తరించె నరాతు లదర. 4

దేశపాలనమంతయు దీర్చిదిద్ది
మూడుదాష్ట్యములుగజేసి భూపుఁ డేలె

వేడ్క తొంబదితొమ్మిదివేల గ్రామ
జనులు హాయిగ నివసింప జనపదముల. 5

కమ్మరాష్ట్రము, వేంగిరాష్ట్రమ్ము, దేవ
రాష్ట్రముల మూడుగెల్చి పరాక్రమమున
దనకు విశ్వాసపాత్రుఁడౌ తమ్ము విష్ణు
వర్ధనునకిచ్చెఁ బాలించఁ బార్థివుండు. 6

పారసీకసుల్తాన్ ఖుస్రు పర్వేజ నెడి
ప్రభువు తన రాయబారులన్ బంపుచుండె
సీమహీపతి మ్రోలకు నిట్లు చెలిమి
దేశదేశాల విభులతో దేజరిల్లె. 7

బౌద్ధయాత్రీకుఁ డొకఁడు సంబుద్ధగుణుఁడు
హుయనుసాం గను నతఁ డిట హోయలుఁ జూచి
మెచ్చి బాదామినగరంబు మేటియంచు
బొగడె పులకేశి పాలన నెగడుచుండ. 8

గాంగవంశీకుఁడై పేరుగనిన నృపతి
దుర్వినీతభూపాలుని దుహిత బెండ్లి
యాడి పుత్రులఁగాంచె నీ యమలగుణుఁడు
విక్రమాదిత్యుఁ డాదిగా వీరవరుల. 9

రాజపరమేశ్వరుఁ డన విరాజితుఁడయి
పృథ్వివల్లభ పులకేశి పేరుదాల్చె
వేదశర్మ యనంబడు విప్రవరుని
కిచ్చె నిర్బలిగ్రామాన నెంతొభూమి
నిట్లొ భూదానము లనేకమిచ్చె నృపతి. 10

పంచశతములుదాటి ముప్పదియునాల్గు
శకమునం దన పాలన జరుగుచుండ
మాకరప్పను గ్రామ మా మనుజవిభుఁడు
దానమిచ్చెను బ్రాహ్మణోత్తముఁ డొకనికి. 11

సార్వభౌమునిపాలనన్ జైనమతము
గూఢ వ్యాపించె దేశాన వాడలందు
రాతిగుడి జినేంద్రునకు నిర్మాణమయ్యె
సచటి రవికీర్తి నానతి నయిహోలుపురి. 12

నర్మదానదిచాక నరనాథు భువి విస్తరిల్లి యుత్తరదిశ యెల్లగాగ
తుంగభద్రానదీ రంగస్థలంబయ్యు ననికి దక్షిణమున హద్దుగాగ
సామంతనృపులెల్ల చక్రవర్తికి కనుసన్నల మెలఁగుచు నున్నతిగన
పాండ్య, కేరళ, చోళ ప్రభువర్యులనుగెల్చి కప్పముల్ గ్రహియించి
ఖ్యాతినొంద
పారసీకాది నృప రాయబారవరులు
నతనిఁ బొగడఁగ పరదేశయాత్రికులును
మతములన్నిఁట సమబుద్ధి మనసున నిడి
సార్వభౌముఁడు పులకేశి యుర్వినేలె, 13

పల్లవ నృసింహవర్మయు
గొల్లగ చతురంగబలముఁ గూరిచి వీకన్
వల్లభుపై దండెత్తఁగ
బెల్లుగ రణమయ్యె నందు నృపవరుఁ డీల్గెన్. 14

వాతాపి నగరరాజము
నాతరి దహనంబొనర్చి యంతట బోకన్
భీతిం గొలిపెను బ్రజలకు
భూతలనాథు సుతులంత బోడిమివీడన్. 15

* * * *

ఆదిత్యవర్మ, చంద్రాదిత్యుఁడు-642-655.

శూరపులకేశి నల్వురు సుతులు ఘనులు
క్రమత నాదిత్యవర్మ చంద్రాభ్యవరులు
విక్రమాదిత్య జయసింహ వీరవరులు
అంత నాదిత్యవర్మ యే యధిపుఁడగుచు
వ్రాసెఁ బ్రభమీర కర్నూలు శాసనంబు. 1

చంద్రాదిత్య నృపాలుఁడు
సాంద్ర యశో విభవమూర్తి సామంతుఁడు మా
హేంద్రుని వలెఁ బాలించెను
ఇంద్రాణికిఁ దుల్యసాధ్వి యే వేళఁగనన్. 2

విజయ భట్టారికా నామ విదుషి పట్ట
మహిషిగాఁ బేరుగాంచి యీ క్ష్మాపతికినిఁ
దోడుపడి రాజ్యపాలనం దోయజాక్షి
శాసనంబులు వ్రాయించె చతురమతిని. 3

పల్లవ నృసింహవర్మ కప్పములు గొనఁగ
వీరు పదమూడు వర్షముల్ వీఁక నేల
బాలనము జేయఁదొడఁగఁగా నాలమందు
విక్రమాదిత్యుఁ డనుజుండు వీరుఁడగుచు
బల్లవ మహేంద్ర, పరమేశ ప్రభులఁగెల్చె. 4

వీరి పిమ్మట బాదామి పృథ్వియంత
విక్రమాదిత్యునికిఁ జెందె వీరుఁడగుట
నంత సింహాసనంబెక్కి సంతసమున
బాలనము చేయసాగె నా ప్రభువరుండు. 5

* * *

విక్రమాదిత్య I. 655-681.

శత్రురాజుల నెదిరించి సంగరముల
పల్లవ నృసింహ వర్మాది ప్రభుల నడఁచి
రాజ్యసుస్థిరతను గాంచె రాజ బ్రధమ
విక్రమాదిత్య నరపతి వీరవరుఁడు. 1

తమ్ముఁడౌ జయసింహుఁడు, దనయుఁడైన
వినయ భూపతి దోడ్పడ విపులరణము
బ్రత్యహము సల్పి విక్రమాదిత్య నృపతి
చోళ, కేరళ, పాండ్యరాజులను గెల్చె. 2

ఆహవంబున నొరయూరునందు నిలచి
ధర్మశాసనమొకటాని ధాత్రిపుండు
ప్రాయగాఁజేసె నదియె గద్వాల శాస
నంబుగఁ బ్రసిద్ధమై యిపు డందె యశము
లేఖకుఁడు జయసేనుఁ డుర్వీ ప్రకటించ. 3

అనివారిత 'రణరసికుం'
డను బిరుదము దాల్చి చలికి యవనీశుండున్
జనులెల్లఁ బొగడఁ బాలిం
చెను వర్షము లిర్వదారు శ్రీలొప్పారన్. 4

త్రిసముద్ర మధ్యదేశం
బసమాన పరాక్రమమున స్వాధీనపడన్
వెస నేలుచు సత్యాశ్రయ
వసుధాధిపుఁ డొందె కీర్తి వల్లభులందున్. 5

జయసింహనామధారా
శ్రయుఁడను సోదరుఁడుఁ దనకు సంగరత్నేచ్ఛన్
నయమొప్పారం దోడ్పడఁ
గ యొసంగెను లాటభూమి కరుణాన్వితుఁడై. 6

సార్థకంబయ్యే పేరని జనులుబొగడఁ
దండ్రితాతల రాజ్యవిస్తరణజేసె
రాజులెల్లరు కప్పముల్ రహి నొసంగ
* విక్రమాదిత్య నామాంక చక్రవర్తి. 7

చోళవిభుఁడు పోర్బుఖరామ శూరవరుఁడుఁ
దనకు సామంతుఁడై కొల్వ ధాత్రినేలె
బాణరాష్ట్రంబునందున బ్రబలుఁడగుచు
నంటిరేనాడు బాలించు నధికశక్తి. 8

అన్నవరగ్రామమును పూర్వమధికభక్తి
దానమిచ్చెను ముక్కంటి దరణినేత
దానిఁ బునరుద్ధరించె నీ ధాత్రిపుండు
పైడికమతాభివృద్ధికై వాంఛఁ జూపి. 9

* * *

వినయాదిత్య - 681 696.

విక్రమాదిత్య నరపతి ప్రుద్వి బాయ
గొమరుఁడౌ వినయాదిత్య కువలయేశు
డంది బాదామి రాజ్యంబు నధిక శౌర్య
వంతుఁడై పాలనమొనర్చెఁ బ్రజలుమెచ్చ. 1

---

* కొందరీతనిని రెండవ విక్రమాదిత్యుని సామంతుఁడనుచున్నారు.

వినయాదిత్య నృపాలుఁడు
ననిలో మాళ్వనృపు నడచి యశమున్ గొనియెన్
జనపాలు రుత్తరాపథ
మున గల వారలను గెల్చి ముదితుండయ్యెన్. 2

ఇతఁడు పదిహేనువత్సరా లెలమి నేలి
బ్రాహ్మణులకిచ్చి భూము లపారముగను
శాసనమ్ములువ్రాసి యశంబుఁ గొనియె
వేదవిద్యల బోషించు విభుఁడటంచు. 3

ధర్మజునిబోలి వాత్సల్యతను జెలంగి
వాసుదేవునివలె లక్ష్మి వైభవమిడ
నరి నృపాంకుశుఁడయి జామదగ్నిబోలి
భరతుబోలి రాజ్యభరణుఁడగుచు
మెలగెనఁట పార్థివేంద్రు డీ మేదినిపయి. 4

వినయాదిత్యనృపాలుని
కనువుగ విజయాఖ్యనృపతి యరికేసరి యన్
దనయులు జనించి రిర్వురు
ఘన శౌర్యపరాక్రములయి కదనములందున్. 5

అరికేసరి వంశీకులు
వరశూరులు నగుచు మిగుల వర్ధిల్లిరి భూ
వరు సామంతవిభులుగా
ధర వేములవాడలోన దర్పంబొప్పన్. 6

పారసీక నృపాలు కప్పములు గొనుచు
సింహళ నరేంద్ర నప్పనాల్ జెలఁగుచుండ
మలయ కాలాభ్ర మొదలగు మహిపతులును
లోఁబడంగ నృపాలుండు రూఢినేలె. 7

గాంగ, యాలుప, సామంతకాంతు లిర్వు
రమితముగ సాయపడుచుండ నాజియందు
యుద్ధ మల్లాడి బిరుదములొప్పఁ దాల్చి
కీర్తి వహియించె రాజులంగెల్చి వీఁక. 8

సేంద్రకపొగిల్లి రాజు దక్షిణముగుందు
నుత్తరమున శిలాదిత్యుఁ డుర్వి విభుఁడు
తనము ప్రతినిధులుగఁ జేసి ధాత్రినేలె
సంధివిగ్రహుండైయుండ జయసనాధ
వారు సన్నిహితులటంచు వాసిగాంచ. 9

శ్రీరామ పుణ్యావల్లభుఁ
డీరాజుకు సంధివిగ్రహిక లేఖకుఁడై
పేరొంది తామ్రశాసన
భారకుఁడై వ్రాయుచుండు ప్రభువసు నాజ్ఞన్. 10

* * *

విజయాదిత్య 696 - 733.

పార్థివుండవసు విజయుఁడు పరముజెంద
తనయుఁడౌ విజయాదిత్య ధాత్రిపుండు
ధరణి బాలించె నంతట దర్పమొప్ప
యుత్తరాధిపు నొక్కని యుర్వి విభుఁడు
గెల్చి పాలిధ్వజాదుల దాల్చెనండ్ర. 1

జైనపతినున్న శంభుజినాలయ
పోషణకు నొసంగె భూవిభుండు
గ్రామదానమొకటి కద్దమనా నిర
వద్య పండితునకు భక్తితోడ. 2

ఏభె ముప్పదియేడేండ్లు నేల నట్లు
దర్పమున విజయాదిత్య ధరణినేత
తండ్రితాతల్ గడించిన ధాత్రినెల్ల
చెప్పచెవరగ నీడెట్టి చేవకాడొ. 3

పుడమి బాసినయంత నీ భూవరుండు
విన్నబోయెను బాదామి వీరలక్ష్మి
విక్రమాదిత్య చాలుక్య వీరవరుడు
నంత నభిషిక్తుడయ్యె నా యవనిపతిగ. 4

ఆరువందల ముప్పదియారు శకము
వర్షమున విజయాదిత్య ప్రభువరుండు
నమరజేసె నలంపురి యాలయమున
నొక్క ప్రాకారబంధము నుత్సుకతను
భట్టపాదుడు నిర్మించు పనినొనర్ప. 5

పట్టడకల్లున సంగమేశ్వరుని గుడిని
యాన్నపాలుడె నిర్మించె నెసగ గీర్తి
జైన శైవ మతంబుల సమతగాంచి
పేరుగొనె విజయాదిత్య పృథ్వినేత. 6

* * *

విక్రమాదిత్య II. 733 - 747.

ఆరువందల యేబదియైదు శకము
విక్రమాదిత్య నరపతి విభవమొప్ప
బడసె బాదామి రాజ్యంబు పల్లవులును
దెలుగు చోళులు భయమొంద దేజరిల్లె. 1

నంది పోతాఖ్య పల్లవ నరపతిపయి
విక్రమాదిత్య చాలుక్య విభుఁడు రణము
సలిపె జయమొందె నేడవశతముదాటి
నలుబదొక్కటి వర్షాన చలముహెచ్చ. 2

తాతలు గడించినట్టి బాదామి రాజ్య
హద్దులకు భంగమయ్యె నీ యధిపుకాల
మందు క్షీణించుచున్న చిహ్నములుఁ గలిఁగె
నేది యెప్పుడు జరుగునో యెవ్వఁడెఱుఁగు? 3

వీఁక పదునాల్గు వత్సరాల్ సాకి ప్రజల
విక్రమాదిత్యుఁ డీ భువి వీడె నంత
పాలకుండయ్యె బాదామి వసుధనేలఁ
గీర్తివర్మన్నృపాలుండు కీర్తిశాలి. 4

తండ్రి నడచిన దారినే ధాత్రిపుండు
దేవళంబుల లంపురిఁ దేజరిల్లఁ
జేసినట్టులఁ గన్పించు శ్రీలలరఁగ
దక్షిణపుకాశిగాఁ దానిఁ దనరఁజేసి. 5

* * *

కీర్తివర్మ II. 747 - 753.

అలుప ఖేడారువేలులో నధిపతులను
దనదు సామంతులుగఁజేసి ధరణినేలి
కీర్తివర్మయు గొనియెను కీర్తి, నైన
ధాత్రిపుల జివరివాఁడు బాదామి యందు. 1

ఎనిమిదేండ్లు బాలించె నీ మనుజవిభుఁడు
తొల్లి విభవము క్షీణించ నెల్లయెడలఁ
దనదు సామంతనృపులలో దంతిదుర్గ
రాష్ట్రకూటుఁ డెదిర్చియు రణమొనర్చె. 2

ఏడువందల యేబదిమూడు క్రీస్తు
శకమునన్ రాష్ట్రకూట వంశజుఁడు దంతి
దుర్గుఁ డీ దేశము జయించి దోర్బలమున
మేటివై యేలె నంత గర్నాటభూమి. 3

అంత చాలుక్యపతులు సామంతులగుట
వారిచరితలు కాలగర్భాన దూరె
కాలమహిమంబుఁ దెలియఁగాఁ గలమె మనము
బండు లోడలు, నోడలు బండ్లుగావె? 4

* * *

రాష్ట్రకూట పాలనము. 753 - 973.

పశ్చిమ చలుక్యరాజుల ప్రభ దొరంగి
రాష్ట్రకూటపాలనము జెలంగుచుండ
తూర్పుచాలుక్యనృపతులు దోర్బలమున
నచటి సామంతులం గెల్చి రప్పుడపుడు. 1

ఇలను మహిశూరు గాంగరాజుల జయించి
రాణకెక్కను పతి నరేంద్ర మృగరాజు
ప్రముఖలైదుంబ నోలంబ పల్లవులను
వీఁకఁ గెల్చెను విజయాఖ్య వేంగినేత
యైన భువి రాష్ట్రకూట రాజ్యమున నిలిచె. 2

భీమ చాలుక్య నరపతి వేంగియందు
బాలసముసేయఁగా దళవాయుఁ లైన
బిజ్జ, యయ్యప, ధలగ, గోవింద, లోక
భిక్క రాజమయుర్ దాత బిక్క లాజి
సలిపి యందోడి వెనుకకు జనిరి చింత. 3

రాష్ట్రకూటులు బాదామి రాజ్యమేల
విక్రమాదిత్య నామాంక విభులిరువురు
తైలపుం డయ్యనాఖ్యాది ధారుణీశు
లచట సామంతులైయుండినట్లు దోచు. 4

రెండువందల యిర్వది యేండులట్లు
చలికికులులు సామంతులై సంచరించి
తుదకు రెండవతైలపు దోర్బలమున
రాష్ట్రకూటులఁగెల్చి కళ్యాణిరాజ్య
లక్ష్మిఁ బొందిరి ప్రజలు హర్షమును బొంద. 5

ఆంధ్రదేశమునందెట్టి యాధిఁ గనిరొ
పదియవశతాబ్ది కవులలో పంప, పొన్న
నాగసేనులు వెడలి కర్నాటమునకు
జైనమతగ్రంథములకు కన్నడపుబాస
నవతరింపఁగజేసిరి యద్భుతముగ
రేచనయు బద్మకవి యాంధ్రరచనఁజేయు. 6

దంతిదుర్గుఁ డెల్లోరను దైవభక్తి
గుహలఁ దొలిపించె కైలాస గుహలనంగ
గవియు వేదాంతియై వన్నెఁ గాంచినా డ
మోఘవర్షుఁడు (I) ప్రతిభతోఁ బుడమి నేలి. 7

జైనగుణభద్రసూరి రచనమొనర్చె
జినమహాపురాణంబు నీ నృపుని మ్రోల
రాష్ట్రకూటుల సచ్చరిత్రంబు లెన్నో
గల్గినను దీన వివరింపఁ గాదుగాని. 8

కళ్యాణిచాలుక్యరాజ్యము

తైలపదేవరాజు II. 973 - 997.

రాష్ట్రకూటుల పరాక్రమముక్షీణింప నమోఘవర్షుఁ జయించి ముదముతోడ
నూటయెన్మిదియుద్ధములను శత్రువులను బారంగద్రోలి యపారశక్తి
దోర్బలమొప్పుఁగ దుర్గంబులెనుబది యెన్మిదింటి హరించి యెసఁగఁగీర్తి
మాన్యచేతపురంబు మహితస్థలంబంచు నిజరాజధానిగా నెలకొలిపియు
తైలపుఁడు సార్వభౌముఁడై ధరణినేలె
రట్టపాడి యేడున్నరలక్షఁ బ్రతిభఁ
గెల్చె చోళనరేంద్ర దిగ్విజయయాత్ర
తిరిగి పశ్చిమచాలుక్య ధరణిపతుల
బ్రభవెలింగె నచ్చటనుండి బహువిధముల. 1

పరమారవంశ సంభవుఁ
డరివీరుఁడు మాళ్వనేత యగు ముంజపతిన్
దురమున జయించి పిమ్మట
బరిమార్చెను తైలపుండు పగసాధింపన్. 2

ఇరువదినాల్గు వత్సరము లేలెను తైలపచక్రవర్తి యా
ధరణికి తుంగభద్రనది దక్షిణహద్దుగనుండ శూరుఁడై
యరి నృపవర్యులంగెలిచి యాహవమల్లుఁడనంగ మండలే
శ్వరుఁడన బేరుగొంది ఘన సాహసకార్యము లాచరించుచున్. 3

ముసలి మద్రూరుప్రాంతాన భూవిభుండు
నాగరాశ్యాఖ్య పండితునకు నొసంగె
దేవతార్చన సలుపంగ దిట్టపరచి
కొంతభూమిని తనభక్తి కుదురుకొనఁగ
విష్ణువర్ధన బిరుదంబు వీఁకఁ దాల్చి. 4

దానమొక్కటి మిక్కిలి ధర్తపరత
బాగలిగ్రామ కాళేశ భక్తిఁగొలిచి
రాష్ట్రకూటుఁడు కన్నడరాజొసంగ
దానిఁ బునరుద్ధరించె నీ ధాత్రిపుండు
వైరమెంచక ధర్మైక వాంఛజూపి. 5

ప్రభుని సామంతుఁ డాదిత్యవర్మ యేలు
కోగలిని పంచశతమును గోర్కెమీర
ఆర్యవర్మ యొకండేలె నంతముందు
నతఁడు వన మొండు నిర్మించె నాలయమున. 6

ఇతఁడొనర్చిన కార్యము లెన్నిగలవొ
యన్నియును గాలగర్భన నడఁగిపోయె
కీర్తియొక్కటి మిగిలె నీ నృపవరునకు
తిరిగి రాజ్యంబుస్థాపించఁ ధీరుఁడగుచు. 7

జైనమతము విజృంభింప శ్రావణజెల
గొలను నిర్మాణమయ్యెను గోమతేశ్వ
రాఖ్యవిగ్రహ మరువది యడుగులెత్తు
గలది మహి శూర నీతని కాలమందు
నేటికిని దాని బూజింతు నిఖిలజనులు. 8

* * *

సత్యాశ్రయుఁడు. 997 - 1008.

తైలపుఁడు దాటిపోవ సత్యాశ్రయుండు
పాలనకువచ్చి పాలించె పదునొకండు
వత్సరంబులు కళ్యాణి వసుధయందు
వైరియగు చోళరాజును బారఁద్రోలి. 1

రాజరాజచోళుఁడు వేంగిరాజ్యమందు
క్రమముగా ప్రబలుఁడౌటను గాంచి యతఁడు
బయలనంబిసేనానినిఁ బంపి యంత
ధరణికోటాది దుర్గముల్ ధ్వంసపఱచె. 2

వేంగి బాలించు నేత లీ విభునికపుడు
వైరువైరి చోళులకును బంధులగుటఁ
దనదు కర్ణాటభూమికిఁ దండయాత్ర
రాగ వెనుకకు మరలించె వేంగినుండి. 3

రాజరాజను దక్షిణరాజ్యనేత
వీఁక నవలక్షబలమును జేర్చిరాగ
చోళసైన్యాలు వనవాసి జుట్టుముట్టి
కొల్లిపాకాది నగరముల్ కొల్లగొట్టె. 4

దోచి ధనమును స్త్రీలను దుష్టబుద్ధి
దోనపురిదాక నైకొన్న దోర్బలమున
పారద్రోలిరి వారలం బ్రతిభజూపి
విక్రమాదిత్యుఁ డాదిగా వీరులెల్ల. 5

తైలపుఁడు కూర్చిపెట్టిన నేలనెల్ల
నిల్పుకొని రాజ్యపాలన సల్పె నితఁడు

కష్టసమయమ్ములను లెక్కఁగనక పోరి
ధరణిఁ బాసెను విభుఁడు సత్యాశ్రయుండు. 6

* * *

విక్రమాదిత్య V. 1008-1013.

నృపుఁడు సత్యాశ్రయుఁడు భువి వీడినంత
విక్రమాదిత్యుఁ డైదవ విభుఁడు వచ్చి
యేలె కళ్యాణిరాజ్యంబు లీల నతఁడు
చోళరాజులతో బోరుచుండె నపుడు. 1

అట్టి సంగ్రామరంగములందు వీర
లొకరినొకరు జయించలేకుండి రంత
వసుధ నోలంబవాడి ముప్పదియు రెండు
వేలను జయించి యీ నృపుఁ డేలఁదొడఁగె. 2

ఇతఁడు త్రిభువన మల్లాఖ్య పృథ్వీపతిగ
బాలనంజేసి పేరొందె వత్సరమ్ము
లైమ కళ్యాణరాజ్యాన మోదమొప్ప
నయ్యనాఖ్యుఁడు పిమ్మట నధిపుఁడయ్యె. 3

* * *

అయ్యన II. 1013 - 1018.

అయ్యనాఖ్య పృథ్వీపతి యైదువర్ష
ములు మహీపాలనంజేసె ముదితుఁడగుచుఁ
దనకు వసుధైకవల్లభుం డనెడి జ్ఞాతి
సాయపడుచుండ పాలనా సమయములను. 1

ఈనృపాలుని కార్యము లెఱుకపడవు
గాని యీరాజ్యలక్ష్మి భూకాంతు నండ
సుస్థిరంబుగ నిలిచె వసుంధరపయి
నింతలో నయ్యనాఖ్యుఁ డనంతుఁ గలిసె. 2

* * *

జగదేకమల్లజయసింహ II. 1018 – 1044.

అంత జయసింహవల్లభుం డధిపుఁడగుచు
నవని జగదేకమల్లుఁడన్ ఖ్యాతినొంది
నవశతంబులు దాటియు నల్బదిశక
ములు సింహాసనంబెక్కె హర్షమొప్ప. 1

ఇరువదియాఱు వర్షముల నింపుగఁ బాలనఁజేసి యీ నృపుం
డరి నృపవీరులంగెలిచి యాహవభూమిని కాన్కలంది సం
గరమున రాజరాజ జననాథుని వేంగిసుపాలు నోర్చి యా
ధరణి నొసంగెఁబో విజయధాత్రిపురంధ్రి పసన్ యాశ్రితార్థినిన్. 2

నాలుగేండ్లిటు వేఁగిలో నడచిరంత
చోళసైన్యాలు వీఁకమై జుట్టుముట్టి
పారఁద్రోలఁగ విజయాభ్యుపతి నతండు
మరలివచ్చెను కళ్యాణపురమునకును. 3

కాటమయ్య రసాఖ్యుండు ఘనవిభుండు
వీక వనవాసి పదిరెండు వేల నేలు
నితని సామంతుఁడగుచును నేతగిరిని
దాశరసనామసేనాని దండనాథ
రెబ్బరసనాముఁడొకఁడును జేఁదుగొల్వ
నేలవీడున ప్రభుఁడుండి యేలుచుండు. 4

పాలనముసేయు నోలంబపల్లవుండు
దీక్షతో నుదయాదిత్యదేవ నాముఁ
డచటి తొంబదియార్వేల యవనితలము
గంగవాడిని సామంతకాంతుఁడగుచు. 5

రాణి సుగ్గలదేవి విరాళమిచ్చె
తపసి విద్యార్థి సంస్థ కుదారబుద్ధి
వస్త్ర, భోజన, భైషజ్య వసతుల కయి
దేవపురిభూమి గానుగల్ నృపునియాజ్ఞ. 6

ప్రభుని సామంతుఁడైన గోపాలరసయు
నిచ్చమెయి కన్నవల్లి భోగేశ్వరునకు
నిచ్చె భూముల బ్రజలఁట మెచ్చుకొనఁగ
వామశక్తి పండితుఁడు నాధ్వర్యమంద. 7

పెగడ మేలయ్య యొకఁ డతి ప్రీతితోడఁ
గొలుచుమండును భూవరు గహార్మినంది
మూకరసనామ సామంత పుతమినేత
యేలు వనవాసి పడిచెండువేల దాని. 8

ప్రభుఁడు వసియించఁగా కొల్లిపాకయందు
నతని సామంతుఁడైన నాగాతి యరఁ
పుకవకేరి దేవాలయమున కొసంగె
కొంతభూమి తేజోరాశి సంతసింప. 9

దేవాలయములు మఠములు
భూవరు రాజ్యాన మిసలఁ బొలుపొందంగన్
స్థావరులయి విద్యార్థులు
వే విధముల నేర్చుకొంద్రు విద్యలనెల్లన్. 10

ఈ నరేశ్వరునకు జనియించినాఁడు
పుత్రుఁడొకఁడు సోమేశ్వర భూవరుండు !
తనివిదీరఁగఁ దర్పాన ధాత్రినేలి
పుడమిబాసిన యంతనే పుడమిఁజేఁడు. 11

* * *

త్రైలోక్యమల్ల సోమేశ్వరుఁడు I. 1044 – 1068.

జయసింహనృపాలునకు ద
నయుఁడగు సోమేశ్వరుండు నరనాథుండై
భయమొంద శత్రురాజులు
నయమునఁ గళ్యాణి బాలనం బొసరించెన్. 1

వేంగిపై సైన్యములఁ బంపి విపుల రణము
సలిపి రాజ్యంబు తన కైవసంబొనర్ప
రాజరాజనరేంద్రుఁడన్ బ్రభువరుండు
చేయునదిలేక లోఁబడిపోయె నపుడు. 2

శౌర్యసాహసములమేటి సంగరముల
జూపి మెప్పొందె జనులచే భూపతియట
వినుత త్రైలోక్యమల్లుఁడన్ బిరుదొకండు
మతీయు నాహవమల్లు నా బిరుదుదాల్చె. 3

చోళరాజాధిరాజంత శూరుఁడగుచు
దాడిసల్పి కళ్యాణిపై దర్పమొప్పఁ
దోచి, పడద్రోచి కళ్యాణి రాచనగరుఁ

జైనవసతుల సన్నిధి చదునుజేసి
గంపిలిం గొల్లిపాక దగ్ధంబొనర్చి
పోడిమిఁ గెల్చి యితని దన్నాడ చెంత. 4

అశ్వములు, వస్తువాహనాలాజికరులు
నెంచఁ బో యుర్వీవిభులు సుందరాంగు
లంత వశమైరి రాజాధిరాజునకును
నాశనముజేసి పూండూరు నగరమెల్ల
దున్నిపైచిరి చోళులు దోర్బలమున. 5

మేటివిలుకాండ్రు సైనికుల్ ఘాటినడుప
యుగ్గజరాజములు వాజులొంటెలుగల
కచ్చరంగస్థలుల్ భయంకరములయ్యె
సొప్పుమండె నారాలపు ముప్పిదెలుప. 6

కక్షవహించి నాయకులు గాఢమహోద్ధతి బోరుమండగా
దక్షత బట్టి వారల నుపగ్రహ చోళనృపుండు తత్పురిన్
శిక్షనొనంగఁ బాల్పరి పక్షిపులఁగొట్టెను కోటగోడలన్
రాక్షసకృత్యమిట్టి యవి రాజులుదారులు నెంచుమంతఁగన్. 7

చోరరాజాధిరాజతిశూరవరుఁడు
గాని కొప్పము పాల్పంతాని కచ్చరంగ
మంపతఁడు ప్రాణములఁ బాయ సతతెతమ్ముఁ
డైన రాజేంద్రు డని సిల్వ యధిపుఁగెల్చె. 8

రాయబారములంప నిరాదరించ
దంతనాయకుల్ వెసుకకుఁ దరలిరాగ
నిట్టి రణరంగములమధ్య నిడుములంది
రాజ్యపాలనఁజేసె నీ రాజవరుఁడు. 9

ప్రభుని సామంతుఁడగు కీర్తివర్మదేవుఁ
డేలు వనవాసి పదిరెండువేల దానిఁ
గాచు తొంబదియార్వేల గంగవాడి
విక్రమాదిత్యసుతుఁడు దుర్వినీతమున. 10

అధిపురాణి అక్కాదేవి యతిచతురత
రాజ్యపాలనండోడ్పడె రాణమెరయ
నట్లై రాణి లీలాదేవి యలరుచుండు
నిష్టసమయాల నృపతి సంతుష్టిపడఁగ. 11

మహిపు సామంతుఁడై మహామండలేశ
బిరుదము ధరించి కొల్చెడు బిజ్జనాఖ్య
కాలచుర్యవంశీకుఁ డొకండు నట్లై
యితర సామంతులెందరో పతినిగొల్వ. 12

ధర్మవోలు, పొణపురాది స్థలములందు
జైనవసతులన్నిటి మహాజనులు, వెల్లి
పోషణం జేయుచుందురు, ప్రభమిపతులు
శైవదేవళపోషణ జరుపుచుండ. 13

ఉత్తరేశ్వర దేవళంబొప్పచోటఁ
గలదు మఠమొండు ఎలమెలు గ్రామమందు
దానికి నొసంగె నొకగ్రామ దానమచట
తపసి విద్యార్థి పోషణ దనరుకొరకు. 14

భక్తి జయసింహ నోలంబ పల్లవుండు
తర్దవాడి సహస్రము ధాత్రినేలు
చక్రవర్తి సామంతు డై సాహసమున
శైవ దేవుళ మఠము రక్షకుఁ డనంగ. 15

వాసుదేవాఖ్యుఁడన్ గాళిదాస సుతుఁడు
దండనాయకుఁడై ప్రభు నండనుండ
నాతఁడొక మహాసామంత యధిపుఁడగుచు
బేరుజెందెను కర్ణాట పృథ్విలోన. 16

విక్రమపురాన నున్నట్టి విపులసంస్థ
శైవకాలాముఖమఠంబు దేవళంబు
నచటి విద్యార్థిపోషణ లందుకొరకు
గ్రామమొండిచ్చె బల్లవాఖ్య నరవరుఁడు. 17

రట్టకులమహాసామంత రాజొకండు
అంకయాఖ్యుఁ డంకేశ్వరు నచట నిలిపి
గ్రామదాన మొసంగె సుగంధవర్తి
యనెడు దానిని భక్తిమై యధిపునాన. 18

సిందవాడి సహస్రము సీమనేలు
తెలుఁగుచోడుఁడు బిద్దన తెజమొప్ప
రాణ మెరయఁగ బాల నారాయణాది
బిరుదములఁ దాల్చి సామంత పృథ్వినేత
గుండరాదిత్యుఁడొక్కఁడు కాలచుర్య
వంశజుఁడు దానినే యేలెఁ బ్రభమమందు. 19

గండపయ, సుగ్గమయ్య, గంగాధరయ్య
విక్రమాదిత్య విజయాది వీరవరులు
దనకు సేనాను గైయుండి దాడులందు
జయములంగాంచి వేంగి న్యశంబుగొనిరి. 20

వెలసెనొక జైనవసతి కోగలిపురాన
నిచట నాధ్వర్యము వహించు నింద్రకీర్తి

పండితుఁడు, సుప్రసిద్ధుఁడై ప్రజలసేవ
సలుప నందు వసించి యశంబుఁ గొనియె. 21

రెండువందల యేబదియేడుమంది
విప్రవిద్యార్థులున్నట్టి విపులసంస్థ
నాగవావి విద్యాలయోన్నతి కొసంగె
భూములం గొన్ని నచ్చట భూవరుండు. 22

చోళబిద్దన నిరుగ నీ చోళనృపులు
చక్రవర్తి సామంతులై సంచరించి
వసుధనేలి యలంపురి ప్రాంతమందు
నచటి బ్రహ్మేశ్వరుని పూజలాచరింతు. 23

సంగరములెన్నో కూడలి సంగమమున
జోళరాజులతోఁ గల్గి సోమప్రభ
తుదకు నందోడి రుగ్మతన్ దుంగభద్ర
నాత్మహత్యచే మరణించె నఁట భయాన. 24

కన్నెమున్నూరునుం బెదకళ్ళినూరు
నేలు నెలువాడి యేనూరు నేతగిరిని
నిలిచి బిజ్జనచోళుఁడు నేతయగుచు
నితడు పూండూరు యుద్ధానఁ బ్రతిభఁజూపె. 25

* * *

భువనైకమల్లసోమేశ్వరుఁడు II. 1068 - 1076.

పదిశతము లర్వదెనిమిది వత్సరమున
నగ్రజుండగు సోమేశ్వరాఖ్య సుతుఁడు

నంత పట్టాభిషిక్తుఁడై సంతసమున
బాలసంజేసి కళ్యాణీ బ్భితిభమెరయి
వత్సరము లెన్మిదిని వీఁక వసుధపైన. 1

చోళరాజుల ధిక్కారసూచకమన
వీఁక భువనైకమల్లుఁడన్ బిరుదుదాల్చె
సోదరుఁడు విక్రమాదిత్య శూరవరుఁడు
దనకు దోడ్పడుచుండఁగా ధాత్రినేలె. 2

మండలేశ్వర సత్యాశ్రయుండు కొలుచు
బతిని జీమూతవాహన వంశ్యుఁడతఁడు
ఎరియమఠదేవళమునకు నిచ్చెఁ గొంత
భూమి బిక్కేశ్వరున కట బూజసేయ. 3

మనల జయకేశియాఖ్య సామంతనృపుఁడు
రాష్ట్రికవాటుండు పురిగెకి రాజ్యమేలు
మూడువంపలు పభునాజ్ఞ మూలసంఘు
జైనవసతిని పురముగా నంతరించి
దానమిచ్చెను భూమిని ధర్మబుద్ధి. 4

తర్డవాడి సహస్రము ధాత్రినేలు
సోవి యరసనా సామంత భూవిభుండు
మాధవయ్య నాయకుఁ డను మహిపుసేవ
కుండు నగరేశ్వరునకిచ్చె గొన్ని సుంక
ములను రూవెఁగ గ్రామాన మోదమొప్ప. 5

విక్రమపురాన నుప్పటి విపులసంస్థ
శైవమఠదేవళములకు చదువుకొనెడు
వేదవిద్యార్థి పోషణ వెలయఁజేయ

ప్రభుఁడు తంగెడగె వసించఁ బల్లవరస
గరుణ'బాడుబ్పె పాల'నా గ్రామమొసఁగె. 6

వత్సకులదివాకరుఁడును వడ్డెరావు
నారగోమయ్య నా దండనాయకుండు
ప్రభు మహామాత్యపదవీ విరాజమానుఁ
డగుచు బేరొంది కార్యము లమలుపరచు. 7

మహిపు రాణులు రేవల మైలలాఖ్యు
లిచ్చురొసఁగిరి భూదాన మిచ్చకొలఁది
శివపురమున బ్రహ్మేశ్వర దేవపూజ
సలుపుకొరకు సురేశ్వరాచార్యునకును. 8

కోగలి కదంబలిగె చిల్లకుండిరెండు
వేలుఁ బాలించు జయసింగ పల్లవుండు
బాగలి తటాకమునకు నీ ప్రభువతంసు
నాజ్ఞ ధనమిచ్చె బ్రీతితో నమలుపఱుప. 9

వేదవిద్యలఁబోషించి విప్రులమునను
దేవళములు తటాకముల్ వృద్ధిపఱచి
జైన శైవమతంబుల సమతఁజూచి
భూమి దానములిచ్చెను భూవరుండు. 10

* * *

త్రిభువనమల్ల విక్రమాదిత్య VI. 1076-1228.

నృపతి తమ్ముఁడు విక్రమాదిత్యవిభుఁడు
వీరరాజేంద్రచోళు కుమారిఁ బెండ్లి

యూడి యాతని సాయాన నధిపుఁడగుచు
నెలె కర్నాటభాగ విశాలపుడమి. 1

త్రిభువనమల్లాఖ్యుండయి
ప్రభతో బాలించె సితఁడు వైరిస్మపుల్ ద
న్నభయం బొసంగ వేడఁగఁ
బ్రభువయి కళ్యాణపురిని బ్రజ మెచ్చుకొనన్. 2

ధర్మశాస్త్రపురాణదృష్టలఁబోషించి, కవివిద్వాంసుల గారవించి
శైవాలయంబుల, శైవమఠంబుల, దేశమెల్లెడలను దీక్షనిలిపి
జైన, బౌద్ధాది సంస్థల కపకారంబు సలుపక వానిని సమతఁజూచి
విద్యార్థి సత్రాలు వేడ్క చల్వేంద్రలు, చెర్వులుం బావులు జెలఁగఁజేసి
దేవళాల్ సంస్థలు స్థిరముగ నడుపఁగా నగ్రజన్మ్యుల కగ్రహారములిడి
దోర్బలుండగు నా కులోత్తుంగచోళుఁ
బ్రతిష్ఠించియు రాజ్యభక్తితనుగూర్చి
పిస్తరింపఁగ జేసిన విమలయశుఁడు
ధీమ డారవ విక్రమాదిత్య స్నేహుఁడు. 3

ఘన కళ్యాణిని బాలిం
చిన భూవరులంచు నుప్పసిద్ధుండగు నా
జనవరుఁడు విక్రమాది
త్య నరేంద్రుని పాలనంబు దద్దయు నొప్పెన్. 4

చింతలూరు భీమరసానంతపాల
దంతనాయకులంబంపి దర్పమొప్ప
వేంగిరాజ్యమును జయించి వీఁకతోడఁ
బాలనముసల్పెనీ చక్రవర్తి ప్రతిభ. 5

అగ్గజుఁడు సోమభూపతి యలిగి చోళ
రాజుతోజేరి సాగించ రణములెన్నో
వాని బంధించివైచె నీ ప్రభువరుండు
వీఁకఁ గళ్యాణిరాజ్యంబు సాఁ తె నప్పుడు. 6

కార్యశూరుఁడు సామంత కాకతీయ
బేతభూపతి గోరినఁ బ్రీతిమీర
సబ్బిసాయిరమిచ్చెను సాకఁ బ్రజలఁ
గొరవిదేశంబుతో పాటుఁ గూర్మివెలయ. 7

కొల్లిపాకయు, గోడూరు, కోనభూమి
కొండపల్లి యాగమనగల్లు చండిదుర్గ
రాజములనెల్ల హరియించి రాణమెరయఁ
దనదు పాలన నెలకొల్పె మనుజవిభుఁడు. 8

తెలుఁగుచోడుఁడు బల్లయ దేవ్తినేలు
సిందవాడి సహస్రము చెలువు మెరయ
ఘట్యనాంకుఁడౌ చోళుఁ డొకండు గత్తి
పాలకుండయి సామంతపదవినుండె. 9

చోళబల్లయ శ్రీసతి సూనుఁడనుచు
టెంకణాదిత్యుఁడను బిరుదాంకుఁడైన
* నన్నెచోడుఁడు సామంత నరవరుఁడయి
టెంకణము, పాకనాడులు దీవినేలు. 10

---

* త్రిభువనమల్ల బేతరాజు, టెంకణాదిత్య సోమిశెట్టి, త్రైలోక్య మల్లశెట్టి మున్నగువారు వ్రాసిన దుర్మతిసంవత్సరమునాటి శాసనమునుబట్టి యీయనకాలము నిశ్చయింపబడినది. (తె. శా. 106 పుట చూడుడు) త్రైలోక్యమల్లశెట్టి మొదటి సోమేశ్వరుని కాలమువాఁడు. సోమిశెట్టి నన్నెచోడుని సామంతుఁడు.

పండితకవీంద్రుడన నొప్పె ప్రతిభనితడు
నవ్యత కుమారసంభవ కావ్యమొకటి
తెనుగుబాసను రచియించి తేజరిల్లె
సముడనగ నన్నపార్యాఖ్య సత్కవికిని. 11

ఎరువ తొండయ చోళాఖ్యుడేలుచుండు
సార్వభౌముని సామంతు డుర్వితలము
నెరువ కోడూరుప్రాంతాల నేపుజూపె
యేలు కందూరు గోకర్ణ చోళుడొకడు. 12

అవని రేనాడు సేవనాత్మనవిభుండు
చోళవంశ్యుడు సామంతుడేలుచుండు
కన్నరాఖ్యచోళుడొకండు కమ్మనాటి
బాలనము సేయు సామంత వంశ్యుడగుచు. 13

త్రిపురాంతక దేవునికై
నృపతి నలుబడైమ పురములిచ్చియు ద్రవ్యన్
దపసులు విద్వార్థులకును
గ్రహపతో వసతుల నొసర్చెం గీర్తివహింపన్. 14

అరవ విక్రమార్కుడిటు లాంధ్రము కన్నడ భూములందునన్
గౌరవమందగా బ్రజ లభండ పరాక్రమశాలియం చనన్
నేరుపుమీర నేలె భువినేతగ నేబదిచాటివర్షముల్
గోరికతో నృపుల్ వినుతు గోరిక కప్పము లందజేయగన్. 15

సత్కవీశ్వరు కృతిచేత సార్వభౌము
డందుకొను శాశ్వతత్వంబటంచనంగ
విక్రమాంకదేవచరిత్ర విపులముగను
బిల్హణకవీంద్రరచితమై పృథ్విబర్వె. 16

తమ్ముఁడగు జయసింహుఁడు ధాత్రినేలఁ
గోరవనవాసిలోనుంచె గూర్మినంతఁ
దనకు వైరి కులోత్తుంగు దరికిఁ జేర
విక్రమాదిత్యుఁ డాతని వెఱల నడిచె. 17

భావుకుఁ డధిరాజేంద్రుఁడు
భూవరుఁ డగుటకునుఁ జోళపురికేగి యటన్
దా వైరిబృంద మడచియు
బ్రావీణ్యంబొప్ప నతనిఁ బ్రభునిన్జేసెన్. 18

ఆరుమాసముల్ గడచిన యంతలోన
విప్లవము చోళపురిని నావిర్భవించి
హతమొనర్చిరి యధిరాజపతిని జనులు
విక్రమాదిత్యుఁ డవనిని విస్మయోవ. 19

దేవగిరిరాజు యాదవ భూవిభుండు
సాయపడుచుండు మిత్రుఁడై సంగరములఁ
బాండ్య, హోయిసల, కాదంబ పాలకులును
దనకు సామంతులై కొల్వ ధాత్రినేలె. 20

తురగ రేవంతులు, వైరికృతాంతులు, డాల్విద్యచాములు కొల్వుఁగొల్వ
సాహసోత్తుంగులు, సమరధనంజయుల్, సుభటమండలికులు జుట్టునుండ
శూరమహేశ్వరుల్, సుజనప్రసన్నులు, వాహళధూమకేత్వరులు జెలఁగ
ప్రభు మంత్రోత్సాహ వరశక్తిసంపన్నులును పాళు గజకేసరులనుగఱిఁగి
రిపుకుమారకమండలిక గండగత్తెరుల్, నుదిరంతగండలు నొప్పుచుండ
స్వామికార్యార్థులు, స్వామివంచక శిరఃఖండనుల్ మరి నంకకారులుండ
అతులభుజాబలు లాశ్రిత జనతుష్టికారణుల్ రిపుభయంకరులు గల్గ
శరణాగతులకు రక్షణార్హుఁజాలిన 'వజ్రపాకారులు' వరలుచుండ

ముడతొక బెంటకారులు మహిపుఁగొల్వ
మూరురాయకకిబిరుదాంకులుఁజెలంఁగ
రాజలీలాచమత్కార్హిపౌజులుండ
పాదపద్మోపజీవులీ పగిదినుండ
యుగ్వగజములు తురగము లొంటెలుస్న
యుర్విపతి స్కంధావారమొప్పుచుండు. 21

రాణి లక్ష్మీమహాదేవి దోణపురిని
సల్పుచుండును పాలన, శక్తిజూపి
మల్లికార్జున యువరాజు మాన్యుఁడఁగుచు
తర్డవాడి సహస్రము ధాత్రినేలు. 22

భూవరేణ్యుఁడు భక్తిచేఁ బుధులు బొగడఁ
గ్రామదానమొసంగెను కరముబ్రీతి
నచటనున్న స్వయంభుదేవాలయమున
కద్ది "సంబెయవాడ" నాహ్వాయము గలది. 23

చెర్వొకటి, భావి, చఱివేంద్ర స్థిరముజేయ
నచటి విద్యాలయము పోషణాదులకును
దేవతాపూజకొరకును దిట్టపరచి
"మల్లగాన" గ్రామమునిచ్చె మహిపుఁడపుడు. 24

పుడమి పతిపాలనంబునఁ భూసురుంచు
నచట సర్వాధికారి మహాప్రచండ
దంతనాయక మహాదేవ దనరుచుండు
దండయాత్రల గావింప దక్షుఁడగుచు. 25

కొండవల్లికుండి గోవించసేనాన్య
నంతపాల దండనాయకుండు

వేంగిదేశమందు వీరం బాలించఁగాఁ
దిరిగి చోళులాజిఁ దీసికొనిరి. 26

మాలదాలూరు సత్ర విద్యాలయముల
కచటి బుగ్వేదఖండిక కమితభక్తి
భూమినిం గొంత ధనమిచ్చె పోషణకయి
నాగనందనామహాప్రధాన సచివుండు. 27

బౌద్ధదేవాలయంబు దంబళపురాన
గట్టి సంగవశెట్టి నా ఘనుఁడొకండు
నందు తెల్లిగ లేబదిమంది జేయ
దీపదానంబు, సదియట దీప్తినొందె. 28

జైనవసతినిఁ గట్టించి చోనపురిని
సోకశెట్టి భూములనిచ్చె సాకు కొరకు
వృక్షమూలగణము యాపనీయసంఘ
చారుకీర్తి పండిత మునిచంద్రశిష్యఁ
డచట నాధ్వర్యము వహించి యమలుపఱచు
నన్యమతసహనంబట నలరుచుండ. 29

ద్రావిడ బ్రాహ్మణోత్తముల్ ప్రభునివేడ
సపద, కిష్టపట్టికలాది జనపదముల
నిచ్చె నగ్రహారంబుల నిచ్చభద్ర
మలయపండితుఁడట శాసనంబ్రాయ. 30

వేడ్క వనవాసి పదిరెండు వేలతోడ
పానుగల్లెదు నూర్లును బ్రతిభనేలు
చారుణీశ్వర సామంత తైలహుండు
పానుగలు నేలవీడునఁ చాను నిలచి

హొయిసలేశ్వర వినయుఁ డమేయగుణుఁడు
నగరనిర్మాణకుశలుఁడై నెగడుచుండు: 31
† రామేశ్వర గుడిమఠమునఁ
గౌమారవ్యాకరణము కృమముగనేర్పన్
నేమించి నాగవరమయ
భూమిన్‌గొని యొసఁగె నచటి భూదేవులకున్. 32

దాక్షిణాత్యుల సోమనాథపురమనఁగ
నలరుచు స్వయంభుదేవళ మచటి రాజ
ధాని "పురిగర" నగరానఁ దనరుచుండు
వివిధభోగాలఁ జెలఁగుచు విస్తరిల్ల
నేఁడు లక్ష్మీశ్వరంబని వాడుచుండ్రు. 33
++ జైనవసతి యొకటి సల్లేఖనాదులఁ
బేరుఁగాంచి పురిని వెలసియుండె
ప్రతిభఁగన్న జైనభాస్కరనందియు
నందిపండితుండు నుందురచట. 34

రాష్ట్రకూటులు కాలచుర్య నరపతులు
జైన బౌద్ధ ధర్మంబుల సల్పుచుండ
శైవమత దేవళమ్ముల చల్క్యనృపులు
పోషణంజేసి మన్నింతు భూసురులను. 35
వసుధనోలంబవాడి ముప్పదియు రెండు
వేలునిగలంక మల్లాఖ్య విభుఁడు పాండ్య
వంశ్యుఁడుచ్చంగి నుండియు బాలనంబు
సేయు సామంతుఁడగుచు నమేయశక్తి. 36

---

† ఇది సేతురామేశ్వరము కాదు. బీజపూరు జిల్లాలోనిది.
++ సల్లేఖన మనగా, ఆత్మచింతచే నుపవసించుచు మరణించుట.

ధీరుఁడు కుమారతైలపదేవ నృపుని
ప్రతినిధిగ నేలె కోడూరుప్రాంత మతని
రాణి లక్ష్మీమహాదేవి రాణమెరయ
నతనిసుతుఁడు పెర్మాడియు నతిశయిల్ల. 37

మంతల ద్వాదశమున మార్తాండుఁడనఁగ
బ్రథిత చాళుక్య గంగపెర్మాడియనఁగ
నలరుచు కుమారసోమేశ్వరాఖ్యుఁడుండి
కొల్లిపాకను బాలించి గూర్చిముదము
కుంతలాభ్యుదయమొఱర్చి గొనియె యశము. 38

విజ్ఞానేశ్వరుఁ డను కవి
ప్రజ్ఞమెయిన్ ధర్మశాస్త్రగ్రంథముప్రా సెన్
విజ్ఞానేశ్వరమనఁగను
దజ్ఞులు మెచ్చుంగఁ దానిఁ ధాత్రిపునాజ్ఞన్. 39

నరవరుని మంతలేశ్వరుఁ
డరికేసరి చలికివంశ్యు డట బాలించున్
ధరణిని వేములవాడను
పురి తన కాపురముగాఁగఁ భుజబలమొప్పన్. 40

వేంగిదేశమును జయించి వెడలి కీర్తి
గాంచినాఁడు తైలపదేవపార్థివుండు
మాళ్వరాజ్యంబు లోఁగొని మహితయశము
నొందినాఁ డామహేశ్వరుఁ డుర్విలోన. 41

చక్రవర్తికి పెక్కండ్రు సతులు గలరు
రాణి లక్ష్మీమహాదేవి బ్రథమయయ్యె
అభినవ సరస్వతీనామ యరపదేవి
మన్నదేవి మహారాణి వన్నెకెక్క

భవ్యచరితలు శ్రీశైల పశ్చిమమున
ద్వారనగరలంపురిదేవు భక్తి గొల్తు. 42

సకలప్రవేశ భట్టా
రక నామఁడు గురువరుండు ప్రభువర్యునకున్
సకలంబు తర్కవిషయము
లకలంకముగాఁగఁ దెల్పు నవిరళబుద్ధిన్. 43

శైవమఠములనెందఱో స్థానపతులు
వరలుచుండఁగ నాదిత్యభట్టొకండు
జ్యోతిషపరీక్షలోనెగ్గి ఖ్యాతినొందె
చక్రవర్తి బహూకృతుల్ సల్పుచుంఠ. 44

సిందెనాగ్నిహోరముకకుఁ జెందినట్టి
భూమిని పురాణపఠనకై భూసురులకు
నిచ్చెను కుమార జయకర్ణ నృపతివరుఁడు
మాన్యకీర్తి ప్రైగడ తనమంత్రికోర్కి. 45

మైలలాఖ్య పట్టపుదేవి మాన్యరాలు
నింక కేతలదేవియు నృపుని సతులు
గానవచ్చుచు నున్నారు ఖ్యాతిపరులు
దానములఁజేసి శాసనాల్ దనరఁబ్రాసి. 46

ఈవిధమున నల్లిలులు
శైవమఠంబులును విద్యజదివెడి సంస్థల్
దేవళము లన్నసత్రాల్
భూవరుఁడేర్పరచి యేలె బుధులు నుతింపన్. 47

* * *

భూలోకమల్ల సోమేశ్వర III. 1126-1138.

విక్రమాదిత్యుఁ డీ భువి వీడినంత
నతని పుత్రుఁడు సోమేశ్వరాఖ్య విభుఁడు
వీఁక భూలోకమల్ల నా బిరుదు దాల్చి
పాలనముసల్పె కల్యాణి ప్రభవెలుంగ
నచట పదిరెండువర్షముల్ హర్షమొప్ప. 1

చోళరాజప్రతినిధియౌ శూరవరుఁడు
గొంకరాజను వెలనాటి కువలయేశుఁ
డంత ప్రబలుఁడై వేంగిరాజ్యము హరింప
బ్రతిఘటునసేయునేరఁడీ పాలకుండు. 2

ఈ నృపాలునకును జనియించిరట కు
మారులిర్వురు జగదేకమల్లనృపుఁడు
తమ్ముఁడు కుమారతైలపధాత్రిపుండు
రాజ్యపాలనంచోప్పడి రాణమెరయ. 3

వెంకనాభ్యచోళుఁ డొకండు వీఁకనేలు
సార్వభౌముని సామంతుఁ డుర్వితలము
కన్నెనాడు, రేనాడును పన్నెకెక్క
హదరికల్లును నంద్యాల నధివసించి. 4

సిందవాడి సహస్రము సీమ, ములికి
నాడు త్రిశతము నేలెడి నరవరుండు
మల్లదేవాఖ్యుఁడితని సామంతుఁడగుచు
విస్తుత త్రైలోక్యమల్లుఁ డన్ బిరుదుదాల్చి. 5

బేతభూపతి పలనాటి పృథ్వినేలు
హైహయాన్వయుఁడప్పగ విఖ్యాతినొంది

సోమరస తిక్కపయ్యలు శూరవరులు
దండనాయకులై ప్రభు సండనుండ. 6

దక్షిణపుకాశియని ఖ్యాతిఁ దనరుచుండు
కదలె వాడదేవునకు భూకాంతుఁడప్పుడు
హించనేరి గ్రామము పన్నులెల్ల నొసఁగి
దానములు షోడశముచ్చె ధర్మబుద్ధి. 7

సార్వభౌముని సామంత సకరదేవ
చోళభూపతి1 నరవాడి చుట్టునేలు
నచటి కుకునూరు రామేశ్వరాఖ్య దేవు
నకు నొసంగెను భూమి భూనాథునాజ్ఞ. 8

హొయిసలుఁడు బిట్టిదేవుఁడీ యుర్వివిభుని
మేటి సామంతుఁడై యేలె ధాటిఁజూపి
దక్షిణంబెల్లను జయించి దర్పమొప్ప
నితఁడు రామానుజ మతంబు నిచ్చఁగొనఁగ
జైనమతమడుగంటె నా జనపదముల. 9

* * *

జగదేకమల్ల II. 1138 – 1149.

సోమేశ్వరభూపాలుం
డీమహీవీడి చనినంతనే కళ్యాణిన్
సోమ జగదేకమల్లుఁడు
భూమీశ్వరుఁడయ్యె ప్రజలు బొగడఁగ నతనిన్. 1

---

1 ఇది నలవాడియనిగూడ వాడుకజెందెను. పూర్వము నలవంశీకులుండెడిది.

ఇతని బంగరు నాణెము లిప్పటికిని
గానఁబడుచుండు దేశభాగ్యంబుఁ దెలుప
రాణి లకుమామహాదేవి రాణమెరయఁ
దనకుఁ దోడ్పడుచుండఁగాఁ ధాత్రినేలె. 2

గొయదవాడపురి న్నిరుం గోల చోళ
రాజు సామంతుఁడగుచును రాజ్యమేలు
వీరపాండ్యు డు బాలించు వీఁకతోడ
నచటి నోలంబవాడిలో నధిపునాన. 3

కుంతలలబను విషయాన గుదురుకొన్న
మాసివాడిపాంతంబును మహిపునాజ్ఞ
మండలేశ్వర కుప్పదేవుండు నేలు
చక్రవర్తి సామంతుఁడై సాకఁ బ్రజల. 4

విష్ణువర్ధన బిరుదాంక వీరవరుఁడు
బిట్టిదేవు డాతని సుతుఁడట్టివాఁడె
హొయిసలేశ్వర నరసింహ యుర్వివిభుఁడు
నితని సామంతుఁడగుచును నేలుచుండు. 5

పదునొకేండ్లు కర్ణాటపు వసుధనేలి
సోమ జగదేకమల్లుఁడు జొచ్చె దివికి
నంత నూర్మడి తైలపాఖ్య జనవిభుఁడు
నందె సింహాసనంబు కళ్యాణపురిని. 6

* * *

తైలపదేవుఁడు III. 1149 - 1162.

ధరణిఁ బాలించుచుండఁగఁ దైలపుండు
ననుమకొండ సామంతుఁడైనట్టిరాజు
దుర్జయాన్వయ పోలుఁడు దోర్బలమున
నితనినోర్చి స్వతంత్రుఁడై యేలసాగె
కొరవిదేశంబునందు నకుంఠితముగ. 1

తైలపన్నృపాలు బలహీనతను నెఱింగి
యంతవరకును వనవాసి యధిపుఁడైన
కాలచుర్యన్నృపాలుఁడు ఘనుఁడుబిజ్జ
నాఖ్య సామంతుఁడీ రాజ్య మాక్రమించె
వీఁకఁ గళ్యాణిపురమున వెలయఁ బ్రతిభ. 2

తైలపభూమీశుండిటు
బాలించెను కన్నడంబు బ్రభ క్షీణింపన్
దాలిమి పదమూడేండ్లిల
గాలము సన్నిహితమైన గతుఁడైపోయెన్. 3

* * *

కాలచుర్యబిజ్జలుఁడు

బిజలుఁడు దేశపాలన వీక సలుప
వీరశైవమతంబభివృద్ధియయ్యె
మిండ జంగాలఁ బోషించుచుండ మంత్రి
బసవన, నృపాలుఁడాతని వదల్వైవ
వీరశైవులు చండిరి బిజ్జలాఖ్య. 1

శివుఁడొకఁడె దేవుఁడతనిఁ బూజింపవలయు
లింగరూపంబునుంచి కోరికల నొంద
శివునిభక్తులు సైతము శివసమాను
లన్యులెల్లరు హీనులటందు్ర వీరు. 2

వీరశైవమతం బభివృద్ధికొరకు
దేశికపిత వెలసె జాను తెనుఁగు నందు
పండితారాధ్య చరిత బస్వస పురాణ
ములు ప్రధానములగు నాంధ్రభూమిలోన
రగడలాదిగ వెలసె కర్నాటభాష. 3

శ్రీపతియు పండితారాధ్య చెన్నబసవ
బసవలింగాఖ్యు లీ మతవ్యాప్తిపరులు
పాల్కురికి సోమనాధుఁడీ వరుసవాడె
యన్యమతసహనములేని యార్యకోటి. 4

జైనసమయులతో వీరశైవులెల్లఁ
ఘోరముగఁబోరి, జరపి సంహారకాండ
నగరు కల్యాణి పాడగు నటులజేసి
రట్టి వీరవిహారము లడఁగినంత. 5

* * *

జగదేకమల్ల III. 1163 – 1184.

ఇంతవరకేలుచుండి సామంతపదవి
తైలపుఁడు, బిజ్జనయుగూడ ధరణిఁబాయ
నంత జగదేకమల్ల నామాంక చలికి
రాణనొప్పెను గల్యాణిరాజ్యమందు. 1

తంత్రమునెఱింగి యపుడు స్వతంత్రుఁడగుచు
ధీరతఁ బ్రతాపచక్రవర్తి యనఁబరగి
పాలనముఁజేసె కర్ణాటి నేల నంత
నిరువదొక్కేండ్లు తనదగు మురువుజూపి. 2

శూరకులమనదగ్గ శిలారవంశ
సోవిదేవాఖ్య సామంత భూవిభుండు
నితని సామంతుఁడగుచు నున్నతి జెలంగి
యేలుచుండును మహి నెలమేలునాడు. 3

మల్లపురిలో తటాకనిర్మాణమునకు
గొంత భూమినొసంగెను గోరెమీర
దండనాయక దుగ్గమయ్య ధాత్రినేలు
చుండు త్రైలోక్యమల్ల విభుండు వీఁక, 4

కోగలి, కదంబరిగె, చిల్లకుండి రెండు
వేలుబాలించు సామంత వీరపాండ్యుఁ
డచటి విష్ణ్వాలయమునకు నధిక భక్తి
భూమినొసఁగెను బాగలిన్ భూపునాజ్ఞ. 5

అంత జగదేక మల్లుఁడీయవనిఁ బాయ
వీఁకఁ గళ్యాణి రాజ్యంబు సాకుకొరకు
వీరసోమేశ్వర చలుక్యశూరవర్యుఁ
డప్పుడు సింహాసనం బెక్కి హర్షమునను.

* * *

త్రిభువనమల్ల వీరసోమేశ్వర IV. 1184 - 1192.

అంత నాల్గవ సోమేశ్వరాఖ్యచలికి
విభుఁడు కళ్యాణిఁబాలించె విభవమొప్ప
వీర సోమేశ్వరుండను పేరుదాల్చి
వత్సరములెన్మిదికిమించి వసుధపైన. 1

నావిడిగె గ్రామపన్నులు భూవరుండు
భక్తినొసఁగె స్వయంభు దేవరకు నిచ్చ
ధర్మపురి తటాకమునకు దానమిచ్చె
గొన్ని భూముల, బన్నుల నన్నివదలి
తేజిమయ్య సేనాధిపతియు ముదంబు
జెంది, నృపుఁడట బాలనఁ జేయుచుండ. 2

గోవగేయ నామకోటలో వసియించి
రాజ్యమేలె నితఁడు రాణమెరయ
ప్రభుఁడు దాల్చెనపుడు త్రిభువనమల్లాఖ్య
బిరుద మొకటి తనకుఁ బ్రీతి గొలుప. 3

భోగదేవాఖ్య చోళుఁడు భూవిభుండు
పాలనము సేయు పెంజేరు ప్రాంతమందు
చక్రవర్తి సామంతుఁడై చాకచక్య
మలరఁగాఁ బ్రజలెల్ల వారభినుతింప. 4

సిందవంశీకుఁడును మహామండలేశుఁ
డైన యచి దేవరస ప్రభునాజ్ఞబొంది
కాల కాలేశ్వరునకును గ్రామమందు
భక్తి నొసఁగెను వరిపంటబండు పొలము. 5

వీర సోమేశ్వరునిఁగెల్చి వీఁకనంత
నాక్రమించి కళ్యాణీ దోర్వీక్రమమున
దేవగిరిరాజ్య మైతుగి భూవరుండు
పాలనము సేయఁదొడఁగెను ప్రతిభఁజూపి
హొయసలేశ్వరుఁడొక కొంత నుర్వీఁగొనఁగ. 6

చలికి కులులు సామంతులై సంచరించి
రంత గుజరాతు మున్నగు ప్రాంతములను
వారి చరితలన్నియుఁ గూర్చ వశముగాదు
కాలగర్భనఁ గలిసిన కారణమున. 7

* * *

వేములవాడ చలికివంశము.

అరికేసరి II. 1008-1050.

వినయాదిత్య నృపాలుని
తనయుండరికేసరికిని ధర నరసింహుం
డు నృపతి, రాజాదిత్యుం
డను వాఁడాతనికిఁ గల్గె యశముం బొందన్. 1

అరికేసరి నాముఁడు భూ
వరు విజయాదిత్య చలికి పనుపున వేంగీ
శ్వరుని పయి దాడి సలిపియు
దురమున నాతనిఁ జయించె దోర్బలమొప్పన్. 2

జనియించెను రాజాది
త్యున కంతట యుద్ధమల్లుఁ డూర్జితుఁడగు నా
జనపాలోత్తమునికిఁ గ
ల్గెను నరసింహ నరవరుఁడు గీర్తివహింపన్. 3

అతని కరికేసరీ నామ సుతుఁడుగల్గి
పాలనముఁజేసె వేములవాడలోన
భూరి విక్రమనే తత్రిభువనమల్ల
విక్రమాదిత్య సామంత విభుఁడనంగ
నలరి బిజ్జనరక్షించి, ఖ్యాతినొందె. 4

నరసింహుండు కదంబుల
నరి సైన్యము ఘూర్జరాళి నడచి యశంబున్
ధరఁగొనియె నండ్ర వానికి
సరియని కీర్తిని వహించె క్ష్మాపాలుండున్. ప

అతిథి యభ్యాగతుల సత్రమలరఁ జేయ
నచట పానీయశాలయు నమరఁజేయ
దేవతాపూజ కొరకును దిట్టపరచి
నూటెనిమిది నివర్తనాల్, మేటిభూమి
యొసఁగె వేములవాడ నీ యుర్వివిభుఁడు. 6

* * *

ముగింపు.

వివిధమత సంస్కృతులుగల్గి, వేదవిద్య
విగ్రహారాధనము లభివృద్ధియయ్యె
సంస్కృతాంధ్ర కర్నాటభాషలుఁ జెలంగ
నిలను బశ్చిమ చాలుక్య లేలునపుడు. 1

అంగరంగ భోగములఁ జెలంగఁజేయ
దీపము లఖండముగ వెల్గఁ దేవళముల
ప్రజలు, నృపతులు, భృత్యులు, భక్తవరులు
ధనము భూముల నిత్తురీ ధాత్రియందు. 2

శైవమఠములు, విద్యార్థిసంస్థ లెన్నో
యెల్లచోట్లు, తటాకముల్ వెల్లివిరిసె
కఅవెఱుంగక ప్రజలు సుఖంబునొంద
రణములనివార్యమైనను రాజులకును. 3

* * *

ఆదేయము.

అరువది రెండవ సంవ
త్సరప్రాయపు రచనమిద్ది తజ్ఞులుదీనన్
నెరసులు గల్గిన దిద్దియు
సరిజేసి పఠింప మిగుల సంతసపడెదన్.

కొత్త భావయ్య చౌదరి,
10-1-1959.

* * *

స్థల సాంకేతములు.

అంగ = బెంగాలు దేశము.

అలూప

కర్నాటము = కన్నడదేశము.

కమ్మరాష్ట్రము = కృష్ణకు దక్షిణోత్త రములందలిది.

కమ్మనాడు = గుంటూరు జిల్లాలోనిది.

కళింగ = ఉత్తరాంధ్రదేశము.

కుంతల :

కతంబలిగొ = బీజపూరు జిల్లాలోనిది.

కొడలి = ఒరంగల్లు ప్రాంతము,

కోసల = అయోధ్యదేశము.

కేరళ = నేటికేరళమే. (మలబారు)

కొంకణము = పశ్చిమ సముద్రము ప్రక్కజిల్లా.

కోనసీమ = గోదావరిజిల్లాలోనిది.

కోగలి 500 = బీజాపూరుజిల్లాలోనిది.

గాంగ :
గాంగవాడి : } 96 వేలు = మైసూరు లోనివి.

ఘూర్జర = గుజరాత్.

చిల్లకుండి = బీజపూరులోనిది.

చోళ = దక్షిణదేశ ఒరయూరు ప్రాంతము,

టెంకణము = అనంతపూరు ప్రాంతము.

తర్దవాడి 1000 = బీజపూరులోనిది.

దేవరాష్ట్రము = శ్రీకాకుళము జిల్లా యలమంచిలి ప్రాంతం.

దేవగిరి =

నలవాడి లేక నరవాడి = కర్నూలు లోనిది.

నోలంబవాడు = 32 వేలు = మైసూరు లోనిది.

పలనాడు = గురజాల, మాచెర్ల ప్రాంతం.

పాండ్య = దక్షిణ మధురప్రాంతం.

పురిగరి-300 = బీజపూరులోనిది.

పాకనాడు = కడపజిల్లాలోనిది.

బాణరాష్ట్రము = నెల్లూరులోనిది. పెన్ననది చుట్టు గలది.

మగధ =

మద్రక =

మరాట = మహారాష్ట్రము.

మాళ్వ = ఉజ్జయినీ ప్రాంతము.

మూషిక =

మౌర్య = మౌర్యులుపాలించినది.

యెలమేలునాడు = బీజపూరులోనిది.

రట్టపాడి 7½ లక్ష = రాష్ట్రకూటరాజ్యము తర్వాత చాలుక్యులది.

రేనాడు = కడప జిల్లాలోనిది.

లాట = గుజరాతి.

వేంగి = మధ్యాంధ్రదేశము.

వైజయంతి = మైసూరులోనిది.

వట్టూర :

వాకాటక = వాకాటకులుపాలించినది.

వనవాసి = మైసూరులోనిది.

సబ్బిసాయిరము = కరీం నగర ప్రాంతం.

సిందవాడి = బీజపూరులోనిది.

హిరణ్యరాష్ట్రము = నెల్లూరుజిల్లా లోనిది. ఆత్మకూరుతాలూకా ప్రాంతం.

హొయిసలరాజ్యము = మైసూరులోనిది

BCI

REH 112 B 184 15L

ఇప్పటికి ప్రచురణమైన గ్రంథములు.

1. నరేంద్రుడు, (విద్వాన్ వేదులసూర్యనారాయణశర్మ)
2. బుద్ధగీత, (విద్వాన్ వేదులసూర్యనారాయణశర్మ) 1.50.
3. చంద్రహాసము, (శ్రీ. జి. జోసపుకవి) 0.75.
4. మనస్విని, (శ్రీ పండిత సత్యనారాయణరాజు) 1.00.
5. త్రిలింగవైభవము, (శ్రీ వారణాశి గంగాధరశాస్త్రి) 1.00.
6. మాబడి, (శ్రీ తెన్నేటి కోదండరామయ్య) 3.00.
7. ఆదర్శగృహిణి, (శ్రీమతి యలమర్తి రాజేశ్వరీదేవి) 1.00.
8. ఆర్యచాణక్యుడు, (విద్వాన్ వేదుల సూర్యనారాయణశర్మ) 4.00.
9. రాజావీరబల్, (శ్రీ యమ్. వి. యస్. కృష్ణమూర్తి) 1.25.
10. శ్రీహర్షశీలాదిత్యుడు, (శ్రీ యమ్. వి. యస్. కృష్ణమూర్తి) 1.00.
11. ఆంధ్రనాయకశతకము, (శ్రీ కాసుల పురుషోత్తమకవి) 0.50.

అచ్చులో:

1. జాయప సేనాని
2. ముసునూరి కాపయనాయకుడు.

వాయల ముద్రణాలయము, తణుకు – 1959.

మవను ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనావట్టిక

పుస్తకం పంఖ్య	REH112B184
పుస్తకం పేరు	పశ్చిమ చాలుక్య రాజ్య చరిత్ర
తారీఖు	25/11/24
ముందు అట్ట	
వెనుక అట్ట	
మొత్తం పేజీలు	
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేవి పేజీలు	
తయారు చేసేవది	
పేజీలు విడదీసేవది	
స్కాన్ చేసేవది	
పరీక్ష చేసేవది	
పేజీలు పరిచూసేవది	
బైండింగు చేసేవది	
ప్యాకింగు చేసేవది	
పరిస్థితి	

PRAGATHI